సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 25 జులై 2024 | పేజీలు 8

గ్రామీణ రోడ్లకు..

## మోక్షం ఎప్పుడో..?

- మర్రిపాడులో అధ్వాన్నంగా రహదారులు
- ఇబ్బందుల్లో ప్రజలు, వాహన చోదకులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు


8 లో


5 లో

### కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానితో ఎంపీ వేమిరెడ్డి భేటీ

జిల్లాలో గ్రామీణ ప్రాంత రహదారుల బాగుకు విజ్ఞప్తి

ప్రజా సమస్యల పరిష్కారానికి

# కృషి చేస్తా

- నూతన కమిషనర్ సూర్య తేజ


సూర్య తేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :**

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన కమిషనర్ మల్లవరపు సూర్య తేజ తెలియజేసారు. నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్గా బుధవారం ఆయన కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల సమక్షంలో పూర్ణ కుంభంతో వేదపండితులు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. పారదర్శకంగా పాలన అందించేందుకు కృషి చేస్తానని, ప్రజలనుంచి ప్రతిరోజూ అర్జీలు స్వీకరిస్తానని తెలిపారు. నగర పాలక సంస్థ నిర్దేశించిన గడువులోపు పనులన్నీ పూర్తయ్యేలా పర్యవేక్షిస్తానని నూతన కమిషనర్ తెలిపారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాలతో సమీక్షలు నిర్వహించి నగరాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తామని కమిషనర్ తెలిపారు. మంచినీరు, రోడ్లు, పారిశుధ్యం తదితర అంశాలపై -మిగతా 5లో

# ఎస్సీ కాలనీవాసుల కల నెరవేరేనా !

ప్రభుత్వాలు మారి ప్రజాప్రతినిధులు మారుతున్నా.. ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. ఏ గ్రామానికి వెళ్లినా.. మౌలిక సౌకర్యాల కల్పన లేమి ప్రధాన సమస్యగా ఉంది. కాలాలు మారినా.. రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. ప్రజాస్వామ్య వెల్లివిరుస్తున్నా.. రాజకీయాలు పేదలకు చేరువవైనా.. స్వాతంత్ర్యం సాధించి దశాబ్దాలు దాటినా.. దళితులు విజ్ఞానం పెంపొందించుకున్నా.. నేటికీ దళితుల కాలనీకి వెళ్లాలంటే రహదారుల సొగసును చూస్తే దళితుల తలరాతలతో పాటు వారి కాలనీలకు వెళ్లే రహదారుల్లో ఎలాంటి మార్పు లేదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. ఏ పాలకులూ వచ్చినా.. వరికుంటపాడు ఎస్సీ కాలనీ మాత్రం మారడం లేదన్న అక్షరసత్యం.




20 ఏళ్లుగా రోడ్డు కోసం ఎదురుచూపు
చిన్నపాటి వర్షానికే చిత్తడి చిత్తడిగా..
అత్యవసర సమయాల్లో నరకయాతన
హామీలే తప్ప.. అమలు శూన్యం !

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :**

మండల పరిధిలో కూతవేటు దూరంలో ఉన్న జంగం రెడ్డిపల్లి దళిత కాలనీకి వెళ్లే రహదారి చిన్నపాటి వర్షానికే చిత్తడి చిత్తడిగా మారుతుండటంతో.. మా ఖర్మ ఇంతేనా ! అని దళితులు ఆవేదన చెందుతున్న దారుణ పరిస్థితి. దీన్ని బట్టి చూస్తే అన్ని రాజకీయ పార్టీల పని తీరు దళితుల పట్ల వారికున్న విశ్వాసం ప్రేమ బోధపడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జంగం రెడ్డిపల్లి దళిత కాలనీలో సుమారు వంద కుటుంబాల వరకు జీవనం సాగిస్తున్నాయి. ఆ కాలనీలో నుండి మండల కేంద్రమైన వరికుంటపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ గ్రామం సుమారు 30 మంది విద్యార్థిని విద్యార్థులు కాలినడకతో పాఠశాలకు నడిచి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడిచిన రెండేళ్ల కాలంలో దళిత కాలనీలో అభివృద్ధి పనులు, సిమెంటు రహదారులు వేశామని పేర్కొంటున్న పాలకులు, నాయకులు అమాయక దళితులకు ఏమని సమాధానం చెబుతారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు దళిత కాలనీలకు వెళ్లే రహదారి ఈవిధంగా దారుణంగా ఉంటున్నాయి. రెండు దశాబ్దాల్లో చిన్న రహదారి నిర్మాణం కూడా చేయించుకోలేకపోయా రా.. అంతటి సమర్థులు కాలేకపోయారా.. లేదా పాలకులు దళితులే కదా.. మనకు ఎదురేం చెప్పగలరని నిర్లక్ష్యం వహిస్తున్నారా.. అని గ్రామస్తులు వాపోతున్నారు. అసలు -మిగతా 2లో

ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న

## జిల్లా వైసీపీ అగ్ర నేతలు

**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న విధ్వంసకాండలకు నిరసనగా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసన ధర్నా కార్యక్రమంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జీలు, ఎమ్మెల్సీలు ముఖ్య నాయకులు ఎంపీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వరి పంటను పరిశీలించిన ఏఓ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చినమాచునూరు రైతు సేవ కేంద్రం పరిధిలోని నాగరాజుపాడు గ్రామంలో సాగవుతున్న వరి పంటను బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎస్. రామమోహన్ పరిశీలించారు. ఇందులో కాండం తొలుచు పురుగు మరియు ఆకు ముడత పురుగు గమనించడం జరిగింది. కాండం తొలుచు పురుగు ఆశించినప్పుడు మొక్క మధ్య ఆకు ఎండిపోయి మొవ్వు చనిపోతుంది. ఆకు ముడత పురుగు వలన ఆకు ముడుచుకొని పత్ర హరితాన్ని గోకి తినడం వల్ల ఆకు తెల్లగా అవుతుంది. వీటి నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రాములు లీటర్ నీటికి లేదా క్లోరిపైరిఫోస్ 2.5 ఎంఎల్ లీటర్ నీటికి పిచికారి చేయాలని తెలిపారు. అనంతరం రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఏఏ ఎస్‌కె. షాజీయ, విఏఏ ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

కంప్యూటీకరణ

## వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో కంప్యూటరీకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ ఒ.ఆనంద్ సహకారశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టరు అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం జరిగింది. పిఎసిఎస్‌ల సామర్థ్యం, పారదర్శకత పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం జిల్లాలో 78 పిఎసిఎస్‌లను -మిగతా 3లో

సూర్య
www.suryaa.com
గురువారం
॥ 25 జులై 2024 ॥


# రాష్ట్రాభివృద్ధి సీఎంతో.. కావలి కనకపట్నం కావ్యతో సాధ్యం

## టీడీపీ నాయకులు ఏగూరి చంద్రశేఖర్ వెల్లడి

**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రాజకీయాలు రోజురోజుకి పెను మార్పులు సంభవించడం, తద్వారా రాష్ట్ర పరిపాలన పాలకుల మీద పడటం సహజమే.. గత ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందని, అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం.. తద్వారా కేంద్రంలో కీలకంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకంగా వ్యవహరించడం ఏపీ ఎంతో ప్రాధాన్యతను సంచరించుకోవడం గొప్ప విషయమని కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతో సాధ్యమైందని, కేంద్ర పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన బడ్జెట్‌లోనే తేటతెల్లమవుతుందన్నారు. అలాగే కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ద్వారానే కనకపట్టంగా రూపుదిద్దుకుంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఏగూరి చంద్రశేఖర్ తెలిపారు. కావలి నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలలో రోడ్లు, డ్రైన్లు, అలాగే అనేకమైన అభివృద్ధి పనులు నిర్వీర్యమైపోవడం కావలి పట్టణ ప్రజలు చూశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి ఎన్డీఏ కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి గెలుపుతోనే కావలి అభివృద్ధికి పునాది వేసిందని, ఉదాహరణకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గృహం ముందు, ముసునూరు ప్రాంతాల్లో రోడ్లు వల్ల ఎంతో మందికి ప్రమాదాలు జరిగాయని, అక్కడ ప్రజలు ఎన్నిసార్లు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి మొరపెట్టుకున్నప్పటికీ అభివృద్ధి అయితే జరగలేదు. రోడ్లు వేయలేదు. అదే ప్రస్తుత ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గెలిచిన వెంటనే.. ఆ రోడ్డుకి





టీడీపీ నాయకులు ఏగూరి చంద్రశేఖర్

సుందరమైన రూపాన్ని తీసుకువచ్చిన ఘనత, అంతేకాకుండా కావలి మున్సిపాలిటీకి స్పెషల్ గ్రాండ్ కింద రూ.74 లక్షలను మంజూరు చేయించి, కావలి మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇంకా గత ప్రభుత్వంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను వెలుగు తీసి సుమారు ఇప్పటికీ కొన్ని కోట్ల రూపాయల మేరకు కబ్జాయిన స్థలాలను ప్రభుత్వానికి అప్పజెప్పినారు. ప్రస్తుతానికి ఇంకా ఎన్నో అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్తులను వెలికితీస్తుండే పనులు కావలి ఎమ్మెల్యే నిమగ్నైనారని, ఇది చాలదా కావలి కనక పట్టణానికి పురోగతి.. ఇంకా రానున్న రోజుల్లో తుమ్మలపెంట రోడ్డు అలాగే వైకుంటపురం ఫ్లైఓవర్ బ్రిడ్జికి కృషి చేసేందుకు తను నిరంతరము కావలి నియోజకవర్గ ప్రజల కోసమే అన్నట్టుగా జీవిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఏగూరి చంద్రశేఖర్ తెలిపారు. అలాగే ముసునూరు రైల్వే గేటు అండర్ బ్రిడ్జిని కూడా ప్రారంభమైనయని ఈ సందర్భంగా తెలిపారు.

# నెల్లూరులో ప్రారంభమైన వన మహోత్సవం

## ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం



**నెల్లూరు విద్య, మేజర్‌న్యూస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్, నెల్లూరు క్షేత్ర కార్యాలయం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. నెల్లూరు రంగనాయకుల పేటలోని పీఎంఆర్. మున్సిపల్ హైస్కూల్ నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, తొలిరోజు నవాబుపేటలోని ఎం.సి.హెచ్.ఎస్. ప్రత్తి వారి పాఠశాల, పప్పుల వీధిలోని వైవిఎం సీహెచ్ స్కూల్(సత్రంబడి)లోనూ మొక్కలను నాటారు. అనంతరం ఆసక్తి గల విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. వారధి ఫౌండేషన్ ఈ కార్యక్రమానికి సంరక్షణ సహకారం అందిస్తుండగా, శుభమస్తు షాపింగ్ మాల్, పెరుమాళ్ సిల్క్స్ సహకారాన్ని అందిస్తున్నారు. లాయర్ పత్రిక, యాక్ట్ ఛానల్, రెడ్ ఎఫ్‌ఎంలు మీడియా పార్ట్నర్‌లుగా వ్యవహరిస్తున్నాయి. సామాజిక వనవిభాగం, నెల్లూరు డివిజన్ సహకారంతో వందలాది మొక్కలను రానున్న నెల రోజుల్లో నెల్లూరులోని అన్న పాఠశాలల్లో నాటుతున్నట్లు భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులు మొక్కలు నాటడం పట్ల ఆసక్తి చూపుతున్నారని, అవకాశం ఉన్న ఇంటిలోనూ పెంచేందుకు ఆసక్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మొక్కలు నాటటమే కాకుండా ప్రతి తరగతికి ఒక మొక్క సంరక్షణ బాధ్యతలు అప్పగించటంతో పాటు, మొక్క ఓ స్థాయి వరకూ పెరిగే దాకా వారధి ఫౌండేషన్ పర్యవేక్షిస్తుందని సంస్థ చైర్మన్ రంగనాథ్, కార్యదర్శి ఆర్మాట్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం 3 పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుల తోపాటు విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను పరిశీలించిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గిరిజన గురుకుల బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పర్యవేక్షించారు. ముందుగా అక్కడ పిల్లలకు పంపిణీ చేయుచున్న ఆహార మెనూ పరిశీలించి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రతను పరిశీలించారు. పిల్లల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. గిరిజనులకు గురుకుల పాఠశాలలో అందిస్తున్న ఆహారాన్ని పరిశుభ్రంగా ఉంచాలని వారికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు ప్రతి ఒక్కరు కూడా అందించాలని ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల శివకుమార్, పార్లమెంట్ డిఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.కిషోర్, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ నాయకులు సాయితేజ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ కార్యదర్శి కన్యంపాటి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ నూతన ఆరోగ్య అధికారిగా డాక్టర్ చల్లా చైతన్య



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారిగా డాక్టర్ వెంకట రమణను తన మాతృ విభా గానికి బదిలీ చేయడం జరిగింది. నగరపాలక సంస్థ నూతన ఆరోగ్య అధి కారిగా డాక్టర్ చల్లా చైతన్యను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం నగరపాలక సంస్థ కమిష నర్‌కు తన జాయినింగ్ రిపోర్ట్‌ను సమర్పించి విధుల్లో చేరారు.

# ఎస్సీ కాలనీవాసుల కల నెరవేరేనా !




(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీరాజ్‌కు చెందిన ఈ రోడ్డు సమస్యను అసలు అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారా..? లేదా అనే అనుమానాలు సైతం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మార్గంలో అధిక శాతం ఎస్సీ ప్రజలే నివసిస్తున్నారు. ఉదయం లేస్తే ఏ నిత్యవసరం కావాలన్నా, వైద్యం కావాలన్నా, పంట ఉత్పత్తులు తరలించాలన్నా నరకం చూస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణిస్తుంటారు. 108, 104, పశువైద్య సంచార వాహనాలు ఈ గ్రామనికి అసలు రావని, గతంలో వీటి కోసం పోరా టాలు జరిపిన నాయకులు కూడా.. ప్రజాప్రతినిధులయ్యాని, ప్రస్తుతం వారిని ప్రశ్నిస్తే వారు సైతం మౌనం వహిస్తున్నారని అయా గ్రామస్తులు వాపోతున్నారు.

### వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నాం : శేషం రామయ్య



వరికుంటపాడు నుండి మా గ్రామానికి రాత్రి వేళల్లో వెళ్లాలంటే భయంతో వెళ్లాల్సి వస్తుందని, వీధి దీపాల స్తంభాలను ఏర్పాటు చేయడం కోసం మా గ్రామంలో అందరం కలిసి సొంత నిధులతో వీధి దీపాలు స్తంభాలు వేసుకున్నాం. ఇలా కొంతకాలం సాగింది. కానీ ఆ వీధి దీపాలు పంచాయతీలోకి తీసుకున్న తర్వాత వాటిని మరమ్మత్తులు చేయకుండా నిరుపయోగంగా వదిలేశారు. మేము అనేక సందర్భాలలో అత్యవసర సమయాల్లో ఎక్కడికైనా వెళ్లాలంటే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తుడు శేషం.రామయ్య తెలిపారు.

### కంప చెట్లను తొలగించాలి : రాజాబాబు



మా గ్రామంలో సీసీ రోడ్డుకిరువైపులా కంపచెట్ల పెరగడంతో రాత్రివేళల్లో ఆ గ్రామంలో తిరగాలంటే నరకయాతన పడాల్సి వస్తుంది. మా గ్రామంలో డ్రైనేజీలు లేక వర్షాకాలంలో ఇబ్బందికరమైన జీవితం సాగిస్తున్నామని గ్రామస్తుడు కె.రాజాబాబు తెలిపారు.

### రోడ్డు సౌకర్యం కల్పించాలి : శేషం.దేవదాసు



వర్షాకాలంలో మా గ్రామంలో ఉండే విద్యార్థులు వరికుంటపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. మా గ్రామంలోకి వచ్చిన నాయకులు, ప్రజాప్రతినిధులు మాకిచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో అవి కలగానే మిగిలిపోతున్నాయి. మా గ్రామంలో వీధి దీపాల స్తంభాల కొరత ఉంది. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు మా గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తుడు శేషం.దేవదాసు కోరారు.

# బీమా పథకాలను అందరికీ వర్తింపజేయాలి

## ఇంటింటా సర్వే నిర్వహించాలి : ఎల్‌డిఎం ప్రదీప్‌కుమార్





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయనున్న భీమా పథకాలను సమాజంలో అందరికీ వర్తింపజేయాలని నెల్లూరు జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ ప్రదీప్‌కుమార్ కోరారు. బుధవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన భీమాపథకాల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. పిఎం జెజెబివై, పిఎంఎస్‌బివై అనే రెండు భీమా పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మెప్మా సివో జి.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసదస్సులో ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ పథకాలు ఎంతో ప్రయోజనకరమని, వయసు ప్రామాణికం తప్ప కుల, మత, వృత్తులకతీతంగా పేద, ధనిక తారతమ్యం లేకుండా అర్హులవుతారని తెలిపారు. ఇందుకుగాను ఇప్పటికే మెప్మా ఆర్‌పిలు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారని, వేగవంతం చేసి నాలుగురోజుల్లోగా పూర్తిచేసి ఈ పథకాలకు అర్హుల జాబితాలు రూపొందించాలన్నారు. పిఎం ఎస్‌బివై పథకం ద్వారా 18 నుండి 70 సంవత్సరాలలోపు వారు స్త్రీ, పురుషులెవరైనా 20 రూపాయలు ఏడాదికి చెల్లించి బీమా పొందాలన్నారు. ఏడాదికొక దఫా 20 రూపాయల ప్రీమియం చెల్లించాలన్నారు. వారికి 5లక్షల ప్రమాద బీమా ఉంటుందని ఆయన వివరించారు. పీఎంజెజెబివై పథకంకు 18 నుండి 49 సంవత్సరాల వారు ఏడాదికి 436 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే 2 లక్షల ప్రమాద బీమా ఉంటుందని పేర్కొన్నారు. మెప్మా రీసోర్స్ పర్సన్స్ మున్సిపల్ పరిధిలోని అన్ని కుటుంబాలకు నేరుగా వెళ్ళి సర్వేచేయాలని, అర్హులందరి పేర్లు నమోదు చేయాలని, 20 రూపాయలు, 436 రూపాయల ప్రిమియం వసూలు చేయాలని, ఎవరైనా రెండు పథకాల్లో కూడా బీమా సౌకర్యం పొందవచ్చని, ఇతర బీమా బాండ్లున్న వారు కూడా ఈ పథకాలకు అర్హులేనని ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేయనున్న ఈ రెండు పథకాలు ఎంతో ప్రయోజనకరమైనవని, ఈ బీమా ఒక ధీమా, భరోసాగా ఉంటుందని పేర్కొన్నారు. ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సర్వే పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఆత్మకూరులో మెప్మా సిబ్బంది, ఆర్‌పిలు అంకిత భావంతో పనిచేస్తున్నారని, ఎలాంటి విబేధాలకు తావు లేకుండా తమ విధులు తాము నిర్వహిస్తుంటారని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో 28 మంది ఆర్‌పిలున్నారని, 746 స్వయం సహాయక సంఘాలు కాగా, 7460 కుటుంబాలున్నాయని, ఆర్‌పిలు ఏమాత్రం అలసత్వం లేకుండా సర్వే సత్వరమే పూర్తిచేయాలని మెప్మా సివో జి.మాధవి కోరారు. కార్యక్రమంలో స్టేట్‌బ్యాంక్ ఫీల్డ్‌ఆఫీసర్ షబ్బీర్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ హరికృష్ణ, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఆత్మకూరు శాఖ సూపర్‌వైజర్ కె.మల్లికార్జునరావు. స్వయం సహాయక సంఘాల లీడర్లు, ఎస్‌ఎల్‌ఎఫ్‌ఓబి ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# రాపూర్ సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి : జిల్లా రిజిస్ట్రార్‌కు సీపీఐ వినతి



**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని పొర్లుగట్టు ప్రాంతానికి చెందిన నాగేంద్ర అనే అతని ఇంటి స్థలాన్ని నకిలీ పత్రాల ను సృష్టించి రాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, ఈ విషయం తెలుసుకున్న సదరు ఇంటి యజమాని సిపిఐ నాయకుల దృష్టికి తీసుకురాగా అక్కడ ఉన్న ఇన్చార్జి సబ్ రిజిస్టార్ జగన్మోహన్ రావుకి విషయం తెలియజేసి వారు చేసిన నకిలీ రిజిస్ట్రేషన్ కాగితాలు, సదర యజమాని దగ్గర ఉన్న డాక్యుమెంట్స్ అన్నిటిని కూడా ఇచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేసిన తెలియజేయడం జరిగింది అప్పుడు వెంటనే ఆ నకిలీ రిజిస్ట్రేషన్ రద్దు చేసి మీకు ఫోన్ చేస్తామని చెప్పిన జగన్మోహన్ రావు 10 రోజులైనా ఎటువంటి సమాధానం లేకపోగా ఇవాళ సదర యజమాని అయిన నాగేంద్ర సిపిఐ నాయకులతో కలిసి జిల్లా రిజిస్టర్‌ను కలిసి తమకు జరిగిన అన్యాయంపై విచారణ చేసి సబ్ రిజిస్టర్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు తమకు న్యాయం చేయాలని జిల్లా రిజిస్ట్రార్‌ను సిపిఐ నాయకులు, యజమాని కోరారు. రాపూర్‌లో ఇంకా అనేక అవకతవకలు పాల్పడడం జరిగిందని, వాటిపై కూడా త్వరలో ఆధారాలతో సహా తమకు అందజేస్తామని, వాటిపై కూడా విచారణ చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగేంద్ర, లీలా మోహన్, ప్రజా వేదిక అధ్యక్షులు పాశం నరసింహారావు, ఇంటి యజమాని నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటీకరణ వేగవంతం చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

నాబార్డు జాతీయ సాఫ్ట్‌వేర్ నెట్‌వర్కుకు అనుసంధానం చేసిందని, అందువల్ల కంప్యూటరీకరణ వేగవంతం చెయ్యాలని సూచించారు. జిల్లాలో 54 పిఏసిఎస్‌లలో 2,03,236 మెంబర్‌షిప్‌లు, 25,914 రికార్డులు అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. మిగిలినవి కూడా సెప్టెంబరులోగా పూర్తి చెయ్యాలన్నారు. జిల్లాలో కొత్తగా మల్టీపర్పస్ డెయిరీ, సహకార, మత్స్య సహకార సంఘాల కంప్యూటరీకరణకు జిల్లా ప్రణాళిక సిద్ధం చేసి ప్రణాళిక అమలుకు లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలన్నారు. సహకార రంగంలో వికేంద్రీకృత ధాన్యం నిల్వ కేంద్రాల నిర్మాణానికి జిల్లాలో కోవూరు మండలం పడుగుపాడు పిఏసిఎస్ పైలట్ ప్రాజెక్టు ఎంపిక కోసం సొసైటీ కమిటీ రిజల్యూషన్ చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. దీనిలో వ్యవసాయ మౌలిక సదుపాయాల్కైన గోడౌన్‌లు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు, చౌకధర దుకాణాలు, కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల క్రింద ఒకచోట ఏర్పాటు చేయడం జరుగుతుందని, పిఏసిఎస్‌ల



ఆర్థిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాలు కల్పించడానికి గ్రామీణ ప్రాంతాలలో ఎల్‌పిజి పంపిణీ, పెట్రోల్ పంపులు అవుట్‌లెట్ల ఏర్పాటు కోసం ఐదు పిఏసిఎస్‌లను గుర్తించడం జరిగిందని వాటి ఏర్పాటుకు అన్ని లైసెన్సులు పొంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మరో 5 పిఏసిఎస్‌లలో పిఎం జన ఔషధి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జేసీ సేదు మాధవన్, డిసిఒ గుర్రప్ప, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, పశుసంవర్ధకశాఖ జెడి కోటేశ్వరరావు, డిపిఓ సుస్మిత, నాబార్డు, సహకార బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు



**విడవలూరు, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయిని ఏర్పాటు చేసి రక్షిత మంచినీటి అందించడం జరుగుతుందని వరిని గ్రామ సర్పంచ్ రావెళ్ల మల్లికార్జున రావు తెలిపారు. ఈ మేరకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి కొళాయిని ఏర్పాటు చేసి రక్షిత మంచినీరు అందించే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగా గ్రామంలోని ఇళ్లను గుర్తించడం వారికి కొళాయి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు ఇందుకోసంగా ఈ గ్రామసభను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భక్తవత్సలయ, కార్యదర్శి సుకన్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దినోత్సవం



**కలిగిరి, మేజర్ న్యూస్ :** కలిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల టీడీపి కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, జాతీయ అత్యుత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత నందనవనం ప్రభాకర రావు ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా క్రొవ్వత్తులదీప ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం కాలంలో ఒప్పందాలను తిరస్కరించిన పాకిస్థాన్ కపట నాటకంతో కాశ్మీర్‌ను ఆక్రమించాలనే దురుద్దేశంతో కార్గిల్ జిల్లాలోని నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదులను సైన్యాన్ని మోహరించి యుద్దానికి కాలుదువ్వింది. ఇది పసికట్టిన మన సైనికులు మంచుకొండల్లో, ఎముకలు కొఱికేలిలో, వీరోచితంగా పోరాడి, శత్రువులను మట్టుపెట్టి, జులై 26న మన భూభాగాన్ని వశం చేసికొంది. ఆయుద్ధంలో 527మంది సైనికులు అమరులు కావడమే కాకుండా 1374 మంది క్షతగాత్రులైనారు. ఈ సైనిక చర్యకు విజయ్ అనే పేరు పెట్టి ప్రతి సంవత్సరం కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటూ సైనికులలో పరాక్రమం నింపడం, అమరులకు నివాళులు వందనాలు తెలియజేయడం ఆనవాయితీ. పౌరులందరూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసికోవడం, దేశభక్తి కలిగిఉండడం తప్పనిసరి. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డి మందు చల్లిన వేరుశనగ పంటను పరిశీలించిన దగదర్తి ఎస్‌ఐ



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలం ఉలవపాల్ల గ్రామానికి చెందిన కొవూరు రవీంద్ర బాబు అనే రైతుకు చెందిన ఎకరా 20 సెంట్ల భూమిలో వేరుశనగ పంటను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి ముందు చల్లి పంటను నాశనం చేశారని దగదర్తి ఎస్సై కే.మరిడి నాయడుకి బాధితుడు ఫిర్యాదు చేయడంతో స్వయంగా పొలాన్ని పరిశీలించిన ఎస్సై దీనికి కారకులైన వారిని త్వరలోనే పట్టుకుంటామని రైతుకు హామీ ఇచ్చారు. నిందితులను పట్టుకొని తమకు న్యాయం చేయాలని రైతు రవీంద్రబాబు పోలీసులను కోరారు.



## ఉపాధి పనులు పరిశీలించిన ఏపీవో

మర్రిపాడు మేజర్ న్యూస్: మండల పరిధిలోని నందవరం గ్రామంలో నరసింహులు పొలం కుంట వద్ద జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను స్థానిక ఏపీవో పి వెంకట్ నారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన కొలతల ప్రకారం పనులు పూర్తి చేసి దినసరి కూలి 300/-రూ - పొందాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు. జాబ్ కార్డుల్లో ఒకరి పేరు మీద మరొకరు రాకూడదని, జాబ్ కార్డులో ఉన్నవారే ఉపాధి పనికి రావాలని ఉదయం 6 నుంచి 11 లోపు పనులను పూర్తిచేసుకోవాలని కోరారు. పని ప్రదేశాల్లో కూలీలకు అన్ని సౌకర్యాలతో పాటు మెడికల్ కిట్లు, టెంట్లు అన్ని ఏర్పాటు చేసామన్నారు, గత నెలల్లో ఉపాధి కూలీ పని చేసిన వేతనాలు త్వరలోనే మీ అకౌంట్లో జమ కానున్నయన్నారు, పంచాయతీలో ఎస్సీ, ఎస్టీ, లతోపాటు ఉపాధి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి పనులకు రావాలని ఆయన అన్నారు. అనంతరం, ఉపాధి హామీ కూలి పనులకు వచ్చే ప్రతి ఒక్కరూ ఉపాధి వేతనాలు జమ కొరకు పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని అందులో మీ నగదు సురక్షితంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మర్రిపాడులో అయ్యంకి జయంతి వేడుకలు



మర్రిపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధ వారం చిరస్మరణీయు డు అయ్యంకి వెంకట రమణ య్య 134వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి సల్పి గ్రంథాలయాలను స్థాపించి గ్రంథాలయ పితామహుడిగా ఆయుర్వేదం ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తుడిగా పత్రికా సంపాదకుడిగా ఎనలేని సేవలందించిన అయ్యంకి వెంకటరమణయ్య స్మహనీయుడని మర్రిపాడు ప్రధానోపాధ్యాయుని పద్మలత మర్రిపాడు గ్రంథాలయ అధికారి డి నారాయణరావులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రమటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ స్థాపనలో ఆయన చేసినటువంటి కృషిని విద్యార్థులకు వివరించారు. దీంతోపాటుగా పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను కూడా తెలియజేశారు. ప్రతి విద్యార్థి బాల్యం నుండి పుస్తక పఠనం అలవర్చుకోవడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలతో పాటు దేశ చరిత్ర పురాణాలు ఇతిహాసాలు మహనీయుల చరిత్రలు తెలుసుకోవడమే కాకుండా విలువైన జ్ఞాన సంపదను అర్జించి జీవిత ఆశయాలను నెరవేర్చుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

అనంతసాగరం (మేజర్ న్యూస్) రాష్ట్రంలో విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని అనంతసాగర మండల యూటీఎఫ్ నాయకులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ప్రాథమిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే 117 జీవోను రద్దు చేయాలని, ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం లలో బోధన, ఒకే సిలబస్ ఒకే పరీక్ష విధానం అమల పరచాలని ఎంపీడీవో, ఎంఈఓ, తాసిల్దార్ లకు నాయకులు వినతి పత్రాలను సమర్పించారు. యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హెచ్. మోహన్ ప్రసాద్, మండల అధ్యక్షుడు వద్దిబోయిన వెంకటేశ్వర్లు రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్. సాదిక్, నాయకులు కే.మహబూబ్ బాషా, షేక్.రహమతుల్లా,ఎస్. తిరుపతయ్య, తాజుద్దీన్,ఆర్. కృష్ణయ్య,ఎస్. సుబ్బరాయుడు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# తపాలాశాఖ ఇన్సూరెన్స్‌తో బంగారు భవిష్యత్తు

### - పోస్టల్ ఇన్ స్పెక్టర్ సాయి కృష్ణ



మర్రిపాడు మేజర్ న్యూస్: భారత తపాలా వ్యవస్థ లో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మరియు గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు ఎంతో ప్రాముఖ్యతని సంపాదించుకున్నదని ఉదయగిరి పోస్టల్ ఇన్ స్పెక్టర్ సాయి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ఉదయగి సబ్ డివిజన్ పరిధిలోని మర్రిపాడు మండలం తిమ్మానాయిడుపేటలో భాగం అయినా సింగనపల్లిలో జరిగిన తపాలా శాఖ నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఇన్సూరెన్స్ చేసుకుని మధ్యలోనే కొన్ని కారణాల వలన మరణించిన వారి కుటుంబ సభ్యులకు అతి తక్కువ కాలం లో సెట్టిల్ చేసి ఈ రోజు వారి ఇంటి వద్దనే అందించామని తెలిపారు. ఈమధ్య కాలం లో పోస్టల్ డిపార్ట్మెంట్ చాలా మార్పులు సంతరించుకున్నది అని, ప్రతి ఇంటి లోను పోస్టల్ ఖాతా లు ఉండేలా ప్రయత్నం చేస్తున్నామని, పోస్టల్ డిపార్ట్మెంట్ లో గల అకౌంట్స్ ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా గవర్నమెంట్ నుండి వచ్చే పథకాలుకి సంబందించిన ఏ నగదు అయినా పోస్టల్ అకౌంట్ లలో చేరేలా అందరు అకౌంట్స్ చేయించు కుంటే ఇంటివద్దనే పోస్ట్ మాన్ ద్వారా నగదు తీసుకోవచ్చునని తెలిపారు. అనంతర ఎర్ర గొల్ల శ్రీనివాసులు వాయుల మల్లేశ్వరి అనుముల గుర్తి వెంకటసుబ్బమ్మ ఇన్సూరెన్స్ క్లయములను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగనపల్లి నాయకులు రాచాల శ్రీనివాసులు, నందిపాడు సబ్ పోస్ట్ మాస్టర్ అయినటువంటి రేవూ రు పెంచల నరసయ్య, తిమ్మానాయుడుపేట సబ్టిట్యూట్ పెంచల నరసింహులు, ఖాజా రహంతుల్లా తో పాటు నందిపాడు సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో ని అందరు సిబ్బంది ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సౌత్ మోపూర్ గ్రామంలో ఎరువుల వాడకంపై శిక్షణ



నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్ ) : నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ రైతు సేవా కేంద్రంలో ఆత్మ వారి సౌజన్యంతో సమగ్ర ఎరువుల యాజమాన్యం భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడటం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆత్మ డిప్యూటీ డైరెక్టర్ శివన్నారాయణ గారు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చు అని అన్నారు అదేవిధంగా ఖర్చులు కూడా తగ్గించుకోవచ్చని వివరించారు. జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచకులు మాట్లాడుతూ... సేంద్రియ ఎరువులు వాడకం తగ్గించడం వలన భూమిలోని సూక్ష్మజీవుల చర్య కోల్పోయి భూమినిర్జీవం పంట ఉత్పాదకత క్షీణిస్తుందని తెలిపారు కావున సేంద్రియ ఎరువులు సూచించిన మేరకు రసాయనక ఎరువులు సూక్ష్మ పోషకాలు, జీవన ఎరువులు సమతుల్యంగా వాడి అధిక దిగుబడి సాధించవచ్చు అని వివరించారు. భూసార ఎరువులు పై పోటీగా వాడకూడదని పోటాష్ వాడకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా చీడ పీడల ఉత్పత్తిని తగ్గించవచ్చని తెలిపారు ఏ. పి. సి. న్.ఫ డీపీఎం మాల కొండయ్య ఘన ద్రవ పంచగవ్య కాలుష్యం గురించి విపులంగా వివరించారు జిల్లా వనరుల కేంద్రం ఏవో శైలజ గారు పచ్చిరొట్ల ప్రాముఖ్యత భూ భౌతిక రసాయనిక లక్షణాలు గురించి వివరించారు శాస్త్రవేత్త కిరణ్ కుమార్ రెడ్డి గారు తిరుపతిలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో లభించే జీవన ఎరువులు వాడుకొని రసాయన ఎరువులు 25% తగ్గించుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి రామలక్ష్మి మరియు గ్రామ నాయకులు గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు

# గిరిజన కాలనీ సమస్యలు పరిష్కరించాలని నిరసన



అనంతసాగరం (మేజర్ న్యూస్) మండల కేంద్రమైన అనంతసాగరంలోని గిరిజనీకాలని పలు సమస్యలను ఎదుర్కొం టుందని పరిష్కరించాలని కాలనీవాసులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.నిరసన, తాత్కాలిక ధర్నాకు సిపిఎం పార్టీ మద్దతు తెలిపింది. కాలనీలో మంచినీటి సమస్య తాండవిస్తోందని,ఉన్న చేతిపంపు నుండి శుద్ధ నీరు వస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. జల జీవన్ కార్యక్రమం ద్వారా కాలనీకి మంచినీటి పైప్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికకు స్థలాన్ని చూపించాలని, సిసి రోడ్లు నిర్మించాలని మండల సిపిఎం కార్యదర్శి అన్వర్ భాష డిమాండ్ చేశారు. కాలనీ సమస్యలను ప్రస్తావిస్తూ వినతి పత్రాన్ని ఎంపీడీవో తాజ్ మస్రూర్ కు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వ్యవసాయంపై ఒకరోజు శిక్షణ..

అనంతసాగరం (మేజర్ న్యూస్) మండల కేంద్రమైన అనంతసాగరంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయం, దిగుబడులు, ప్రయోగాలు తదితర విషయాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఉద్యానవన గ్రామ సహాయకులకు ఏ.వో బి. శ్రీనివాస చక్రవర్తి, హార్టికల్చర్ అధికారి రాజశేఖర్ అవగాహన కల్పించారు. సీజన్ల వారీగా వివిధ రకాల పంటలు, వాటి సాగు, అనుసరించాల్సిన వ్యవసాయ పద్ధతులు తదితర విషయాలను బోర్డు ద్వారా వివరించారు. ప్రతి రైతు భరోసా కేంద్రాలలో స్థానిక రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల సహాయ గణాంక అధికారి మోహన్, అగ్రికల్చర్, హార్టికల్చర్ సహాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానితో ఎంపీ వేమిరెడ్డి భేటీ

## జిల్లాలో గ్రామీణప్రాంత రహదారుల బాగుకు విజ్ఞప్తి - సానుకూలంగా స్పందించిన మంత్రి పెమ్మసాని



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో పంచాయత్ రాజ్ శాఖ పరిధిలోని చాలా రోడ్లు గత ఐదేళ్లుగా ఎలాంటి నిర్వహణ లేక తీవ్రంగా దెబ్బ తిన్నాయని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. ఈ సందర్భంగా ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు. రహదారుల నిర్వహణ పనులు చేపట్టకపోవ డంతో రోడ్లు దెబ్బతిన్నాయని, దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామ, మండల స్థాయి, జిల్లా స్థాయిలో వైద్యం, విద్య, ఇతర అవసరాలు, రవాణాకు సంబంధించి గ్రామీణ ప్రజలకు ఈ రహదారులు ఎంతో ఉపయుక్తమన్నారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులైన వరి, మొక్కజొన్న, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, సముద్ర ఉత్పత్తులను మార్కెట్ కేంద్రాలకు రవాణా చేయడానికి గ్రామీణ రహదారులు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. అలాంటి రహదారులను బాగు చేసి జిల్లా ప్రజల అవస్థలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గంలో ఉన్న గ్రామీణ రహదారులు తీర ప్రాంత గ్రామాలకు రవాణా సదుపాయాన్ని అందిస్తాయని, అనేక గ్రామాలు బంగాళాఖాతం సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్నందున, తుఫానుల సమయంలో ఈ రహదారులు చాలా ఉపయోగపడతాయని తెలియజేశారు. కాబట్టి గ్రామీణ ప్రాంత రహదారులను బాగు చేసి జిల్లా, కోవూరు ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి రహదారుల బాగుకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వాసిలిలో ప్రత్యేక గ్రామసభ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వాసిలిలో బుధవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ సభను సర్పంచ్ చెలికా రమా హరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. గ్రామానికి సంబంధించిన అన్ని అంశాలను గురించి చర్చించారు. గ్రామాభివృద్ధి, అవసరాలు, సమస్యలు, తాగునీరు, పారిశుధ్యం, జలజీవన్‌మిషన్, వీధిదీపాలు తదితర అంశాలనుగురించి చర్చించారు. అన్ని అంశాలపై నివేదికలు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిబ్బందికి సూచిస్తూ తీర్మానం చేశారు. మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, ఎంపిటిసి మెంబర్ గద్దె లక్ష్మిప్రసన్న, టిడిపి నాయకుడు గద్దె వీర రాఘవులు నాయుడులు మాట్లాడుతూ.. అవసరమైన ప్రతిపాదనలు తయారుచేస్తే వాటిని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి నిధులు మంజూరు చేయించి సమస్యలు, అవసరాలు తీరుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంకయ్య, పలువురు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకుల పాఠశాల ఏర్పాటుకు అధికారుల సన్నాహం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో బీసీ గురుకుల పాఠశాల ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు ప్రారంభించి బుధవారం పలు భవనాలను పరిశీలించారు. 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో ఆత్మకూరు టీడీపీ ఇన్చార్జిగా ఉన్న ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు కొరకు మంజూరు చేయించగా అప్పటినుండి ఇప్పటివరకు దానిని ఆత్మకురు లో ప్రారంభించకుండా అలాగే వదిలేశారు. ఇటీవల మళ్ళీ ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరులో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా రావడంతో ఈ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకుని వెంటనే ప్రారంభించమని బీసీ వెల్ఫేర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో బుధవారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై వెంకటయ్య ఆత్మకూరు ఆర్డీవో మధులత మరియు స్థానిక అధికారులతో కలిసి ఆత్మకూరు పట్టణంలో బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసేందుకు అనువైన భవనం కోసం పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రభుత్వ మరియు ప్రైవేటు భవనాలను పరిశీలించారు. ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరులో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలు, హాస్టల్ ప్రారంభానికి సిద్ధం చేస్తున్నట్టు దానికి అనువైన భవనం కోసం తాము పరిశీలిస్తున్నట్లు జిల్లా అధికారి వై వెంకటయ్య తెలిపారు. ఆనం రామనారాయణ రెడ్డి మంజూరు



చేసిన రెసిడెన్షియల్ పాఠశాల ఇన్ని రోజులు ఆత్మకూరు నియోజకవర్గం లో ఏర్పాటు చేయకుండా ఉండడంపై ప్రజలు అసహనం వ్యక్తపరిచారు. అనం రామనారాయణరెడ్డి తమకు ఎమ్మెల్యేగా మంత్రిగా వచ్చి తాను మంజూరు చేసిన బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను నియోజకవర్గంలో ప్రారంభించేందుకు సిద్ధం చేయడం ఎంతో సంతోషంగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు. కార్యక్రమంలో బీసీ సహాయ సంక్షేమ శాఖ అధికారిణి ఎం.శ్రీదేవి, రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఆత్మకూరు టీడీపీ నేత చల్లా రవికుమార్ రెడ్డి,ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## మున్సిపల్‌వైస్ సర్ధార్‌కు పితృవియోగం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

ఆత్మకూరు మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్ధార్ తండ్రి షేక్ అహ్మద్‌మొహిద్దీన్ (52) బుధవారం మృతి చెందారు. ఆయన ఇటీవల అనారోగ్యానికి గురై నెల్లూరులోని కిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. బుధవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తదితరులు అహ్మద్‌మొహిద్దీన్ మృతదేహానికి నివాళులర్పించారు. సర్ధార్‌ను ఓదార్చి ఆయనకు, కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. పట్టణంలోని పలు పార్టీలకు చెందిన పలువురు, ఆయన బంధుమిత్రులు ఆహ్మద్‌మొహిద్దీన్ మృతికి సంతాపం తెలిపి సర్ధార్‌కు సానుభూతి తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా




*(మొదటి పేజీ తరువాయి)*

ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతానని కమిషనర్ వివరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ను నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కలుసుకుని పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

**వివిధ విభాగాలను పరిశీలించిన కమిషనర్ :**



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ బాధ్యతలు స్వీకరించి అనంతరం కార్యాలయంలో వివిధ విభాగాలను రెవెన్యూశాఖ, ఎస్టాబ్లిష్ మెంట్, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, కమాండ్ కంట్రోల్ మొదలైన విభాగాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి నగర కార్పొరేషన్ కు మంచి పేరు వచ్చు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదే విధంగా విధులు స్వీకరించిన మొదటి రోజే పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో మొక్కలను నాటు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నూతన కమిషనర్‌ను కలిసిన నూతన ఆరోగ్యాధికారి**

నగరపాలక సంస్థలో హెల్త్ ఆఫీసరుగా నూతనంగా నియమించబడిన డాక్టర్. చల్లా చైతన్య నగరపాలక సంస్థ నూతన కమిషనర్ సూర్యతేజను మర్యాద పూర్వకంగా పుష్పగుచ్చంతో కలిసి తన జాయినింగ్ రిపోర్టు కమీషనర్‌కు అందచేసారు.









**ఎస్పీని కలిసిన నూతన కమిషనర్..**

నెల్లూరు నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా మల్లవరపు సూర్యతేజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా తన కార్యాలయంలో బుధవారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి : డి ఈ ఈ



అనుమ సముద్రంపేట, మేజర్ న్యూస్ : వినియోగదారులు విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని ఆత్మకూరు ఏపీఎస్పీడీసీఎల్ డి ఈ ఈ జనార్ధన్ పేర్కొన్నారు బుధ వారం మండల కేంద్రమైన ఏ ఎస్ పేటలోని సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో మండలంలోని సెక్షన్ పరిధిలో ఉన్న విద్యుత్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డిఈఈ జనార్ధన్ ఏ డి ఈ సురేష్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లిస్తే అదనపు చార్జీలు ఉండవని సూచించారు అలాగే గ్రామాల్లో వినియోగదారులకు డిజిటలైజేషన్ పై అవగాహన కల్పించాలని సూచించారు ఏపీ ఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండల ట్రాన్స్కో ఏ ఈ ఈ నిరంజన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## "అయ్యంకి" అభ్యుదయం అనుసరణీయం



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ : గ్రంథాలయ ఉద్యమానికి జీవితాంతం విశేష కృషి సల్పి సమాజాన్ని అభ్యుదయ మార్గంలో నడిపిన గ్రంథాలయోద్యమకారుడు అయ్యంకి వెంకటరమణయ్య సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని గ్రంథాలయ అధికారిణి కే.మంజులత అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో గ్రంథాల యోద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా గ్రంథాలయమే ప్రజల విశ్వవిద్యాలయమని ఘనంగా చాటి, గ్రంథాలయ సర్వస్వం అనే పత్రికను స్థాపించి, గ్రంథాలయ సాహితీయాత్రలను అపూర్వ స్థాయిలో నిర్వహించిన అయ్యంకి వెంకట రమణయ్య అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయార న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, గ్రంథ పాఠకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసీల్దారుకు ఘనసన్మానం

**ఉదయగిరి మేజర్ న్యూస్** : ఉదయగిరి తహసీల్దారుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై బాపట్ల జిల్లాకు వెళ్లిన కె.నె హ్రూబాబును బుధవారం కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఎన్నికల ప్రక్రియ ముగియడంతో అధికారులు ఆయన్ను తిరిగి పూర్వ జిల్లాకు బదిలీ చేసింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దారు జహీర్ ఖాన్ సీ నియర్ అసిస్టెంట్ సంధానీ, వీఆర్వోలు వెం కట్, జాఫర్, అంజాద్. బిల్లుపాటి వెంకటేశ్వర్లు, మస్తాన్, దయానశ్రీ, అనూష, సర్వేయర్లు రవి, మీరావలి, వెం కటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మాదాల మృతి బాధాకరం



**ఉదయగిరి మేజర్ న్యూస్**: దుత్తలూరు మండలం నర్రవాడ ఎంపీటీసీ, టీడీపీ సీనియర్ నాయకులు మాదాల రామ చంద్ర మృతి బాధాకరమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబు యాధవ్ బు ధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. రామచంద్ర పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేనివ న్నారు. ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఇన్చార్జి తహసీల్దారుగా బాధ్యతల స్వీకరణ



**ఉదయగిరి మేజర్ న్యూస్** : మండల ఇన్చార్జి తహసీల్దారుగా షేక్ జహీర్ ఖాన్ బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దారు నెహ్రూబాబు బాపట్ల జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో ఉన్నతాధికారులు కార్యాలయంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న జహీర్ ఖాన్ ఇన్చార్జి తహసీల్దారుగా నియ ఏమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.





### నెల్లూరులో ప్రారంభమైన

# వన మహోత్సవం

**ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం**

**మొక్కల పెంపకం పట్ల విద్యార్థుల ఆసక్తి.**

**నెల్లూరు, మేజర్ న్యూస్** : గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్ఫూర్తితో భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, నెల్లూరు క్షేత్ర కార్యాలయం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. నెల్లూరు రంగనాయకుల పేటలోని పి.ఎం.ఆర్. మున్సిపల్ హైస్కూల్ నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, తొలి రోజు నవాబు పేటలోని ఎం.సి.హెచ్.ఎస్. ప్రత్తి వారి పాఠశాల, పప్పుల వీధిలోని వై.వి.ఎం.సి.హచ్. స్కూల్ (సత్రం బడి)లోనూ మొక్కలను నాటారు. అనంతరం ఆసక్తి గల విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. వారధి ఫౌండేషన్ ఈ కార్యక్రమానికి సంరక్షణ సహకారం అందిస్తుండగా, శుభమస్తు షాపింగ్ మాల్, పెరుమాళ్ సిల్క్స్ సహకారాన్ని అందిస్తున్నారు. లాయర్ పత్రిక, యాక్ట్ ఛానల్, రెడ్ ఎఫ్.ఎం.లు మీడియా పార్ట్నర్ లుగా వ్యవహరిస్తున్నాయి. సామాజిక వనవిభాగం, నెల్లూరు డివిజన్ సహకారంతో వందలాది మొక్కలను రానున్న నెల రోజుల్లో నెల్లూరులోని అన్న పాఠశాలల్లో నాటుతున్నట్లు భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులు మొక్కలు నాటడం పట్ల ఆసక్తి చూపుతున్నారని, అవకాశం ఉన్న ఇంటిలోనూ పెంచేందుకు ఆసక్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మొక్కలు నాటటమే కాకుండా ప్రతి తరగతికి ఒక మొక్క సంరక్షణ బాధ్యతలు అప్పగించటంతో పాటు, మొక్క ఓ స్థాయి వరకూ పెరిగే దాకా వారధి ఫౌండేషన్ పర్యవేక్షిస్తుందని సంస్థ చైర్మన్ శ్రీరంగనాథ్, కార్యదర్శి ఆర్కాట్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నాడు మూడు పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపా ధ్యాయులతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు ఆసక్తిగా పాల్గొన్నారు.

## ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణ



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ : ఆంగ్ల అక్షరాస్యతను ప్రతి ఉపాధ్యాయుడు అలవర్చుకొని తరగతి గదిలో పిల్లలకు సులభంగా ఆంగ్లం బోధించడానికి సన్నద్ధం అవ్వాలని బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖాధికారులు ఎం. దిలీప్ కుమార్,పి.వి. రత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని డిఎల్ఎన్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం 2 నుండి 5వ తరగతి బోధించే ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆంగ్ల భాషకు ఎనలేని ప్రాధాన్యం ఏర్పడిందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించుకోవాలన్నారు. శిక్షణానంతరం పరీక్ష నిర్వహించి ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ చైతన్య చక్రవర్తి, వసంత్, సురేఖ, సుధీర్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం,అల్లూరు, విడవలూరు ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్తున్న తహసిల్దార్‌కు

# ఘన సన్మానం

**అనుమసముద్రం పేట మేజర్ న్యూస్**: ఏ ఎస్ పేట మండల తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న కె రవికుమార్ ను బుధవారం ఘనంగా సన్మానించారు ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా బాపట్ల నుంచి ఏ ఎస్ పేటకు బదిలీపై వచ్చారు ఈ మేరకు ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అధికారులను తిరిగి సొంత జిల్లాలకు పంపిస్తూ ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు బదిలీపై వెళ్తున్న తాసిల్దార్ కే రవికుమార్ ను కార్యాలయ సిబ్బంది శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఎన్నికల సమయంలో సహకరించిన ఏఎస్ పేట మండలంలోని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు వీఆర్వోలు మీ రావాలి రాఘవులు కార్యాలయ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మంత్రిని కలిసిన స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు

**ఉదయగిరి మేజర్ న్యూస్** : రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడిని బుధవారం సచివాలయ మంలో రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు పీవీ రమణయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చేస్తున్న సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను వివరిం చారు. రైతులను చైతన్యవంతులు చేసి సేంద్రీయ వ్యవసాయం పెంచేందుకు స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో స్వచ్ఛం ద సంస్థల రాష్ట్ర కార్యదర్శి పీకే ప్రకాష్, సలహాదారు మామిడిపల్లి బాలగంగాధర్, కార్యవర్గ సభ్యుడు వెంకటశ్రీనివాస్ తదితరులున్నారు.

## సౌత్ మోపూర్ గ్రామంలో ఎరువుల వాడకం పై శిక్షణ కార్యక్రమం



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్ )** : నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ రైతు సేవా కేంద్రంలో ఆత్మ వారి సౌజన్యంతో సమగ్ర ఎరువుల యాజమాన్యం భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడటం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆత్మ డిప్యూటీ డైరెక్టర్ శివన్నారాయణ గారు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చు అని అన్నారు అదేవిధంగా ఖర్చులు కూడా తగ్గించుకోవచ్చని వివరించారు. జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచకులు మాట్లాడుతూ... సేంద్రియ ఎరువులు వాడకం తగ్గించడం వలన భూమిలోని సూక్ష్మజీవుల చర్య కోల్పోయి భూమినిర్జీవం పంట ఉత్పాదకత క్షీణిస్తుందని తెలిపారు కావున సేంద్రియ ఎరువులు సూచించిన మేరకు రసాయనక ఎరువులు సూక్ష్మ పోషకాలు, జీవన ఎరువులు సమతుల్యంగా వాడి అధిక దిగుబడి సాధించవచ్చు అని వివరించారు. భూసార ఎరువులు పై పోటీగా వాడకూడదని పోటాష్ వాడకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా చీడ పీడల ఉత్పత్తిని తగ్గించవచ్చని తెలిపారు ఏ. పి. సి. న్.ఫ్ డీపీఎం మాల కొండయ్య గారు ఘన ద్రవ పంచగవ్య కాలుష్యం గురించి విపులంగా వివరించారు జిల్లా వనరుల కేంద్రం ఏవో శైలజ గారు పచ్చిరొట్ల ప్రాముఖ్యత భూ భౌతిక రసాయనిక లక్షణాలు గురించి వివరించారు శాస్త్రవేత్త కిరణ్ కుమార్ రెడ్డి గారు తిరుపతిలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో లభించే జీవన ఎరువులు వాడుకొని రసాయన ఎరువులు 25% తగ్గించుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి రామలక్ష్మిగారు మరియు గ్రామ నాయకులు గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు



## రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించిన
# కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.

**బిజెపి నెల్లూరు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుభాషిని.**

నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నెల్లూరు జిల్లా మహిళా మోర్చా జిల్లా కమిటీ బుధవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిని మాట్లాడుతూ 2024 -25 ఆర్థిక సంస్థ బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించిన కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ముఖ్యంగా మహిళా సాధికారతను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టారని తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధాని ని మహిళలోకం ఉద్యమం చేసి ప్రభుత్వాన్ని మార్చిన పరిస్థితుల్లో అమరావతి అభివృద్ధికి ఏకంగా 15 వేల కోట్లను నిధులను కేటాయించి నిర్మాణ రంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. గ్రామీణ మహిళలకు ఉపాధి రంగం అభివృద్ధికి సాధనలో డ్రోన్ దీదీ యోజన పథకం కింద డ్రోన్ పైలెట్లను మహిళలకే కేటాయించి నెలకు 15 వేల రూపాయలు జీవనోపాధి వచ్చేటట్లుగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రతి రంగంలో మహిళలకు పెద్దపీట వేస్తూ అందులో ముఖ్యంగా మహిళలు బాలికలను దృష్టిలో ఉంచుకొని మూడు లక్షల కోట్లను కేటాయించారని, అందులో డ్వాక్రా రుణాలు ఒక్కొక్క మహిళకు గతంలో లక్ష రూపాయలు వరకు లోన్ సదుపాయం ఉండేదని దానిని నేడు అయిదు లక్షలు వరకు పెంచాలని వివరించారు. మహిళల పేరుతోనే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు, ఉజ్వల్ యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు అదేవిధంగా 30% వరకు మహిళలకు 10 లక్షల నుంచి 20 లక్షల వరకు ముద్ర లోన్లు కేటాయించారని, ఇన్ని వరాలు మహిళలకు కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఎన్డీఏ ప్రభుత్వానికి మహిళా లోకమంతా నీరాజునాలు పలుకుతుందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి పైడిమాని సుజన, బిజెపి మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు రక్షించుకోండి

**న్యాయ సేవాధికార సంస్థ**



కావలి మేజర్ న్యూస్: కావలి సీనియర్ సివిల్ జడ్జి ఎం శోభ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రామ్ మూర్తి పేట ప్రాంతంలో ఉన్న ఎస్ ఎన్ ఎస్ జి హౌసింగ్ ఫైనాన్స్ కార్యాలయం వద్ద న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెంబర్ మరియు న్యాయవాది ఇసకల సాయిప్రసాద్ మాట్లాడుతూ, పలు వాహనాలు నడిపే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ మరియు శిరస్సుకు గాయాల నుండి రక్షించుకోవచ్చు అని ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు హెల్మెట్ ధరించాలని లేనియెడల సంబంధిత అధికారులు చరిమానాలు విధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ సమస్య సిబ్బంది మోటార్ సైకిల్ ప్రయాణికులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నా కాంటీన్ల పునరుద్ధరణ పనులు వేగవంతం చేయండి

**- కమిషనర్ సూర్య తేజ, ఐ.ఏ.యస్.,**



నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్): నగర పాలక సంస్థ పరిధిలోని అన్నా కాంటీన్ల పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి రానున్న ఆగస్టు నెల15 వ తేదీ నాటికి అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. తన కార్యాలయంలోని ఛాంబర్ లో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో ఎంపిక చేసిన అన్నా కాంటీన్ల ప్రాంగణాలను పరిశుభ్రం చేసి, కాంటీన్ నిర్వహణకు అవసరమైన విద్యుత్, వెలుగులు, ఫర్నిచర్, తదితర అన్ని మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. అదే విధంగా నగర వ్యాప్తంగా మంచినీటి సరఫరాను అనునిత్యం పర్యవేక్షిస్తూ అంతరాయం లేని పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈలు సంజయ్, చంద్రయ్య, డి.ఈ లు, ఏ.ఈ లు పాల్గొన్నారు.

## శారీరక సౌష్టవం ప్రాముఖ్యతను
# తెలిపేందుకే క్రీడా పోటీలు

నెల్లూరు మేజర్ న్యూస్ (విద్య) : విద్యార్థులలో క్రీడలు శారీరక సౌష్టవం ప్రాముఖ్యత తెలిపేందుకే క్రీడా పోటీ నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి పి వి జె రామారావు మరియుసర్వ శిక్ష అభియాన్ అడిషనల్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి అన్నారు బుధవారం నెల్లూరు నగరంలోని వేదయపాలెం గాంధీనగర్ మున్సిపల్ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ విద్యా విధానం 20 20 ప్రవేశ పెట్టి 4 వ వార్షికోత్సవం సందర్భంగా జులై 22 నుండి 28వ తేదీ వరకు వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని పాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు అందులో భాగంగా ఉషారాణి గాంధీనగర్ మున్సిపల్ స్కూలు సందర్శించి విద్యార్థుల్లో క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని విద్యార్థులలో ఒత్తిడి తగ్గించి చదువు పట్ల ఆసక్తి కనపరిచే విధంగా చేస్తాయని తెలిపారు ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని తెలుపుతూ స్థానిక సంస్కృతిక అనుబంధంగా ఉండే విద్యార్థులకు బాగా తెలిసిన ఆటలను పురాతనంగా ఉన్నటువంటి స్వదేశీ ఆటలు మన సంస్కృతిలో భాగంగా మర్చిపోయినటువంటి కొన్ని ఆటలను ప్రదర్శించి ఆటల ప్రాముఖ్యతను



తెలియజేసి ఆడించాలని ఆమె సూచించారు గురువారం సాంస్కృత దినోత్సవ సందర్భంగా విద్యార్థుల్లో భిన్నత్వం ఏకత్వం భావాన్ని పెంపొందించడానికి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి ఉపాధ్యాయులు పండుగ వాతావరణం తెలుపుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ టీ మమత. కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ కే పెంచలయ్య .మండల విద్యాశాఖ అధికారి మురళీధర్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు . ఉపాధ్యాయులు. విద్యార్థిని .విద్యార్థులు పాల్గొన్నారు.



# పంచాయతీ నిధులు దుర్వినియోగం అంటూ..

**ఉప ముఖ్యమంత్రి పవన్ కు ఫిర్యాదు.**

**ఎమ్మెల్యే సోమిరెడ్డి సమక్షంలో భేటీ.**

ముత్తుకూరు,( మేజర్ న్యూస్) : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను బుధవారం ముత్తుకూరు గ్రామ సర్పంచ్ బూదూరు లక్ష్మీ కలిశారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం అయినాయంటూ గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు తనను ఇబ్బంది పెట్టి నిధులను స్వాహా చేశారని ఆరోపిస్తూ శాసనసభ సమావేశాల్లో ఉప ముఖ్యమంత్రిని కలిసి ఫిర్యాదు చేశారు. స్థానిక సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గిరిజన సర్పంచ్ గా తాను పడిన బాధల గురించి పవన్ కు వివరించారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు, పంచాయతీ అధికారులు సంయుక్తంగా ఇబ్బంది పెట్టి అవకతవకలకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సమగ్రమైన విచారణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయగా డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, పార్టీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున్ యాదవ్, వార్డు సభ్యులు షఫీ ఉల్లా, తదితరులున్నారు.

## దేశ సర్వతో ముఖాభివృద్దే
# లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

**బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి**



జలదంకి,మేజర్ న్యూస్ : ఏపీ అభివృద్ధికి ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి రుజువైందనీ కేంద్ర బడ్జెట్లో అమరావతి రాజధానికి 15 వేల కోట్లు కేటాయించడం సంతోషకరమని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా కేంద్ర బడ్జెట్ లో యువతకు పెద్దపీట వేయడం హర్షినియమని తెలిపారు. ఉపాధి నైపుణ్యాభివృద్ధి కోసం రెండు లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించారన్నారు. దేశయంగా ఉన్నత విద్య కోసం రుణ భరోసా భారీగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారని అన్నారు. తొలిసారిగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల వేతనం చెల్లించేలా మూడు వాయిదాలలో కలిపి గరిష్టంగా 15 వేల రూపాయలు వరకు 2.1 కోట్ల మందికి యువతకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అదనంగా ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు రెండు ఏళ్ల పాటు ప్రోత్సాహకాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేషనల్ స్కాలర్ షిప్ కోసం విద్యార్థులు దరఖాస్తు ల ఆహ్వానం

నెల్లూరు మేజర్ న్యూస్ (విద్య) : జిల్లాలో 9 10 ఇంటర్ ఉన్నత విద్య అభ్యసిస్తున్న దివ్యంగ విద్యార్థులు నేషనల్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల శాఖ సహాయ సంచకులు ఎం వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ .స్కాలర్షిప్ .జి ఓ వి ఇన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు ఫ్రీ మెట్రిక్ కోసం ఆగస్టు 31. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం అక్టోబర్ 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు అర్హులైన దివ్యాంగ విద్యార్థులందరూ అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలని సూచించారు.

## ఈనెల 27న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వ్రతం

నెల్లూరు మేజర్ న్యూస్ (కల్చరల్) : ఈనెల 27న నెల్లూరు నగరం మైపాడు గేటు కేపిఆర్ కళ్యాణమండపం నందు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వ్రతం జరుగుతుందని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రధాన పూజారి శివకుమార్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు ఈ వ్రతంలో పాల్గొనదలచిన భక్తులు తాంబూలం. కొబ్బరికాయలు. 200 గ్రాముల ఆవు నెయ్యి. ఐదు రకాల పండ్లు .పంచ పాత్ర పళ్లెం తెచ్చుకోవాలని సూచించారు భక్తులు కేపిఆర్ కళ్యాణమండపం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద టోకెన్లు తీసుకోవాలని ఆయన సూచించారు.

## కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రకు భారీగా నిధులు ఇవ్వడం సంతోషదాయకం

**టిడిపి యువనేత పిడికేటి వెంకటేశ్వర్లు నాయుడు**



ఆత్మకూరు, మేజర్ న్యూస్ : దేశంలోనే ఆంధ్రరాష్ట్రం ప్రథమ స్థానంలో నిలుస్తుంది అని చెప్పడానికి తాజా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించిన నిధుల కేటాయింపే ప్రత్యక్ష సాక్షమని తెలుగుయువత జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఆత్మకూరు తెలుగు తెలుగుదేశం యువనేత పిడికేటి వెంకటేశ్వర్లు నాయుడు పేర్కొన్నారు.మంగళవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయింపు చేయడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఎన్డీఏ కూటమిలో ప్రధాన పార్టీగా ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంలో తనకున్న ప్రాధాన్యతకు ఈ నిధుల కేటాయింపే నిదర్శనమన్నారు. ముఖ్యంగా అమరావతి అభివృద్ధికి పదిహేను వేల కోట్లు కేటాయించడము అలాగే పోలవరాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్మించేందుకు ఒప్పుకోవడం రైల్వే శాఖకు బడ్జెట్ కేటాయింపు రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి పనులకు అత్యధిక బడ్జెట్ నిధులు కేటాయించడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని దీంతో దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలుస్తుందని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు శాసనసభ్యులు దేవాదాయ శాఖ మాత్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి కూడా ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో దోహదపడతారని ఆశిస్తూ ఈ సందర్భంగా వారికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి, ఎన్డీఏ ప్రభుత్వానికి ఆత్మకూరు పట్టణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని వెంకటేశ్వర్లు నాయుడు అన్నారు.

# రైల్వే రక్షణ వ్యవస్థ కవచ్ సామర్థ్యం ఎంత ?

**భారత్ రైస్ పేరిట బియ్యం విక్రయాలు వాస్తవమేనా ?**
**లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలు**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో రైల్వే రక్షణ వ్యవస్థ కవచ్ పనితీరుపై ప్రశ్నలు వేశారు. రైళ్లు ఢీకొట్టకుండా నిరోధించే సామర్థ్యం కవచ్ వ్యవస్థకు ఉందా.. ఉంటే దాని సమగ్రత స్థాయి తెలియజేయాలని కోరారు. అలాగే కిలోమీటరుకు 50 లక్షల వరకు అయ్యే ఈ టెక్నాలజీ ప్రపంచంలోనే అత్యంత చౌకదనేది నిజమేనా ? ఖర్చు ఇంకా తగ్గించే అవకాశాలున్నాయా.. అలాగే ఈ టెక్నాలజీని ఇతర దేశాలకు విక్రయించే వీలుందా.. అన్న అంశాలపై ప్రశ్నలు వేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. కవచ్ అనేది దేశీయంగా అభివృద్ధి చేయబడిన ఆటోమేటిక్ రైల్ రక్షణ (ఏటీపీ) వ్యవస్థ అని, అత్యంత సాంకేతికతతో రూపొందించబడిందన్నారు. ఈ వ్యవస్థ నిర్దేశిత వేగంలో నడుస్తున్న రైలులో లోకో పైలట్‌కి సహాయం అందిస్తుందన్నారు. రైలు రక్షణ వ్యవస్థను సొంతంగా అభివృద్ధి చేసుకున్న ప్రపంచ దేశాల్లో భారత్ ఒకటని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవస్థకు సిస్టమ్ భద్రతా సమగ్రత స్థాయి-4 ధృవీకరించబడిందన్నారు. కవచ్ - 4.0 వ్యవస్థ రైల్వే ప్రమాదాలను, రైలు ఢీకొనే సంభావ్యతను తగ్గిస్తుందని చెప్పారు. దీని స్పెసిఫికేషన్‌ను ఆర్‌ఎస్‌డీఓ ఆమోదించిందన్నారు. విభిన్నమైన రైల్వే నెట్‌వర్క్‌లకు అవసరమైన అన్ని ప్రధాన ఫీచర్లను ఇది కవర్ చేస్తుందని చెప్పారు. ఈ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడానికి, అమలు చేయడానికి మరిన్ని ట్రయల్స్ వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. అలాగే మన రైల్వే రక్షణ వ్యవస్థ కవచ్‌ను ఇతర దేశాలు స్వీకరించే అవకాశం కూడా ఉందని అన్నారు.

**భారత్ రైస్ పేరిట బియ్యం విక్రయాలు వాస్తవమేనా ?**

లోక్‌సభలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భారత్ రైస్ అనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని పలు ప్రశ్న లు వేశారు. భారత్ ఆటా, భారత్ పప్పు మొదలైన వాటి తరహాలోనే కేంద్ర ప్రభుత్వం భారత్ రైస్ విక్రయించడం ప్రారంభించిన మాట వాస్తవమేనా ? ఒకవేళ ప్రారంభిస్తే.. అందులో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి వివరాలు తెలియజేయాలని కోరారు. అలాగే భారత్ రైస్‌ను నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా విక్రయించేందుకు చర్యలు చేపట్టారా ? భారత్ రైస్‌ను పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా.. అన్న వివరాలపై ప్రశ్నలు వేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిబాయ్ బంబానియా లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు.

ఆహార ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ ధోరణులను తనిఖీ చేయడానికి, సబ్సిడీ ధరలకు మార్కెట్‌లో సరఫరాలను పెంచడం కోసం 6 ఫిబ్రవరి, 2024న భారత్ రైస్ పేరిట రిటైల్ విక్రయాలు ప్రారంభించామన్నారు.

నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కేంద్రీయ భండార్ ద్వారా కేజీ రూ.29 మించకుండా ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా భారత్ రైస్ విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ఈ సంస్థలు తమ రిటైల్ అవుట్‌లెట్‌లు, మొబైల్ వ్యాన్‌లతోపాటు రిటైల్ నెట్‌వర్క్‌ల, ఇ-కామర్స్ ప్లాట్‌ఫాం సంస్థలతో టైఅప్ అయి భారత్ రైస్‌ను విక్రయిస్తాయని తెలిపారు.

# గ్రామీణ రోడ్లకు మోక్షం ఎప్పుడో..?

- మర్రిపాడులో అధ్వాన్నంగా రహదారులు
- ఇబ్బందుల్లో ప్రయాణీకులు, వాహన చోదకులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో గ్రామీణ రహదారులు అధ్వాన్నంగా మారాయి. దీంతో ప్రయాణీకులు వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు. అందుకు సంబంధించిన అధికారులు పాలకులు పట్టించుకోకపోవడంతో ఈ రహదారులకు మోక్షం ఎప్పుడో ? అని పలువురు చర్చించుకుంటున్నారు. గత ఐదేళ్ల నుంచి ఆ రహదారులకు కనీసం మరమ్మతులు కూడా చేసిన పాపాన పోకపోవడంతో మోకాల్లోతు గుంతలతో దర్శనమిస్తున్నాయి. మర్రిపాడు మండలంలో ప్రధానంగా సింగనపల్లి చాబోలు కంప సముద్రం పెగళ్లపాడు పల్లవోలు వెంకటాపురం నందవరం నుండి ఉదయగిరికి వెళ్లే రహదారితో పాటు పడమటి నాయుడు పల్లి ఇర్లపాడు భీమవరం తదితర గ్రామాలకు వెళ్లే రహదారులు మరింత దారుణంగా తయారయ్యాయి. గత పదేళ్ల క్రితం నిర్మించిన ఈ రహదారులు నేడు గుంతలమయంతో దర్శనం ఇస్తున్నాయి. నిర్మించిన నాటి నుంచి నేటికీ ఆ రహదారులు వైపు కన్నెత్తిన చూసిన నాథుడే లేడు. దీంతో మరమ్మత్తులు కూడా నోచుకోలేదు. ఫలితంగా ప్రయాణికులు వాహన చోదకులు నానా అవస్థలు పడుతూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రహదారుల్లో బస్సు సౌకర్యం పెద్దగా లేనందున ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు ఎక్కువగా నడుస్తుంటాయి. దీంతో ఏ గుంతలో ఏ టైరు పడి ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళన చెందుతూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో సీసీ రోడ్లకు ప్రాధాన్యం ఇచ్చారు తప్ప ప్రధాన రహదారులను మరిచారు. దీంతో ప్రయాణం నరక యాతన అయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకొని రహదారులకు మరమ్మత్తులు చేయించడం గానీ.. లేక నూతన రహదారులు నిర్మించడం కానీ.. చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** శిక్ష సప్తహాలో భాగంగా 3వ రోజు విద్యార్థులతో క్రీడలు, శరీర సౌష్ఠం ప్రాముఖ్యతను వివరిస్తూ క్రీడా పోటీలను స్థానిక డిఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు సనత్ కుమార్ సూచనలు, సలహాలతో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏవి సుధాకర్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని తెలియజేశారు. విద్యార్థులకు కబడ్డీ, పరుగు పందెం, క్రికెట్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందని, వ్యాయామ ఉపాధ్యాయులు సునీత, శివకుమార్ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విభా లీప్ ఫర్ వాడ్ ఇంగ్లీష్ లిటరసీ కార్యక్రమం



**నెల్లూరు విద్య, మేజర్‌న్యూస్ :** విభాలీఫ్ ఫర్ వర్డ్ ఇంగ్లీష్ లెటర్స్ ఈ కార్యక్రమం టీచర్ శిక్షణ తరగతులు నెల్లూరు నగరంలోని సొంగు చంకన్న ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. ఇంగ్లీష్ ప్రపంచ భాషని దాన్ని పిల్లలకు ప్రారంభస్థాయి నుంచి బాగా నేర్పడం ఎంతో అవసరమన్నారు. సాంకేతికయుగంలో ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ఉండాలని, అలాగే మన ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఇంగ్లీష్ సబ్జెక్టును అత్యున్నత స్థాయిలో బోధించడం ద్వారా వారిని ప్రపంచ పౌరులుగా తయారు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు ఆంగ్ల భాష బోధనలో మేడ్కోలు అందించడానికి వచ్చిన విభాలీఫ్ ఫర్ వర్డ్ రిసోర్స్ పర్సన్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ మోనిటరింగ్ అధికారి జి.సుధీర్ బాబు, నెల్లూరు అర్బన్ మండల విద్యాశాఖ అధికారి సయ్యద్ అబ్దుల్ హమీద్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద్, టీచర్స్ నిహారిక, చందన, రవళితో పాటు నెల్లూరు అర్బన్ కోవూరు ఇందుకూరు పేట మండలాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 2 నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## జిల్లా ఎస్పీతో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి భేటీ



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి.కృష్ణకాంత్‌తో నెల్లూరు రూరల్ టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. నెల్లూరు రూరల్ సంబంధించి పలు అంశాలను వారు చర్చించారు. ఇటీవల జరిగిన రొట్టెల పండగ విజయవంతానికి జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మంచి సహాయ సహకారాలు అందించాలని ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ నేతలు నూకరాజు మదన్మోహన్ రెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.